**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

**విజయవాడ,**
**తేది : 14 ఏప్రిల్ , 2023.**

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై బిజెపి బండారం బట్టబయలైంది
**– సిపిఐ(యం)**

విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు నిన్న కేంద్ర మంత్రి ప్రకటించి, నేడు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేది లేదని కేంద్రం ప్రకటించడంతో బిజెపి బండారం మరోసారి బట్టబయలైంది. బిజెపి కేంద్ర ప్రభుత్వ నయవంచనను సిపిఐ(యం) తీవ్రంగా ఖండిస్తున్నది. స్టీల్‌ప్లాంట్‌పై బిజెపి నయవంచన, అబద్ధాలు, పూటకొక మాట మార్చే ప్రకటనలపై రాష్ట్ర ప్రగతి కోరుకునే మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు నిరసించాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది. స్టీల్‌ప్లాంట్ గొంతు నులిమి కేంద్రం హత్య చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ మిన్నకుండడం అన్యాయం.

బిజెపి కుయుక్తులు తెలిసే "ప్రజలను వంచించడం ఆపి వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు కేంద్ర మంత్రివర్గం ప్రకటించాలని" సిపిఐ(యం) నిన్ననే ప్రకటన చేసింది. నేటి ప్రకటనతో బిజెపి అసలు స్వరూపం స్పష్టమయ్యింది. గతం నుండీ పార్లమెంట్‌లో బిజెపి కేంద్ర మంత్రులు ప్రజలను గందరగోళపరచడానికే ఒక్కోసారి ఒక్కో ప్రకటన చేస్తున్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడానికి రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలతో అఖిలపక్షం వేసి కేంద్రంతో పోరాటానికి సిద్ధపడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి